వసతులు శూన్యం.. ఫలితాలు ఘనం

- 11 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత
- ఉపాధ్యాయుల కృషితో మెరుగైన ఫలితాలు
- మండల టాపర్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు


వీవీరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

మల్లాపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయులు కొరత ఉన్న ఎస్సెస్సీ ఫలితాల్లో మాత్రం మెరుగైన ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచారు మల్లాపూర్ మండల విద్యార్థులు.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయుల కృషితో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు కోట కీర్తన(564 మార్కులు), దువ్వ మధురిమ(564 మార్కులు)లతో మండల టాపర్లుగా రాష్ట్రస్థాయి ప్రతిభను కనబర్చి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. కాగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 423 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 420 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా మల్లాపూర్ మండలంలో ఎస్సెస్సీ ఫలితాలలో 99.29 శాతం ఉత్తీర్ణతను సాధించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలకు 11 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో కేజీబీవీ మల్లాపూర్, జెడ్పీహెచ్ చిట్టాపూర్, సిరిపూర్, సాతారం,రేగుంట, వీవీరావుపేట, రాఘవపేట, గుండంపల్లి,మొగిలిపేట, కొత్తదాంరాజుపల్లి, వాల్గొండ హైస్కూళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు సాధించామని మోడల్ స్కూల్ విద్యార్థినులు కోట కీర్తన, దువ్వ మధురిమ అన్నారు. భవిష్యత్తులో ఇంజనీర్, కలెక్టర్ అవుతామని తెలిపారు.

ప్రత్యేక తరగతులతో ఉత్తమ ఫలితాలు



మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేజీబీబీ, మోడల్ స్కూళ్లల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాం. రోజూ సబ్జెక్టుల వారీగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి చదువుకునేలా ప్రోత్సాహించాం. 14 ప్రభుత్వ పాఠశాలలకు గాను 11 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాం. విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి వల్లే మండలంలోని ఉత్తమ ఫలితాలతో జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది.

– కేతిరి దామోదర్‌రెడ్డి, ఎంఈవో



కథలాపూర్: మండలకేంద్రంలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాఠకులు అందులో కూర్చుండి చదవడానికి ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చూపి గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించి అన్ని వసతులు ఉండేలా చూడాలని పాఠకులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మనోహర్ గౌడ్, కమిషనర్, రాయికల్ బల్దియా, సెల్ నం.: 891977785

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

క్లుప్తంగా

కోరుట్లలో పోలీసుల తనిఖీ


షాపింగ్ మాల్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

కోరుట్ల: పట్టణంలోని బస్టాండ్, హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హౌజ్‌లు, కిసాన్ షాపింగ్ మాల్‌లో శనివారం పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ లు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, పోలీసులు పాల్గొన్నారు.

బీడీ పరిశ్రమ యజమానులకు సమ్మె నోటీసు


నోటీసు ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కోరుట్ల: బీడీ కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని , కార్మిక, ప్రజా వ్యతిరేక విదానాలను ఉపసంహరించుకోవాలని ఈ నెల 20 వతేదీన సమ్మె నిర్వహిస్తున్నట్టు ఏఐటీయూసీ నాయకుడు సుతారి రాములు అన్నారు. ఈ మేరకు శనివారం బీడీ కార్మిక యజమానులకు సమ్మె నోటీసును అందించారు. దేశ వ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముత్రం, గోవర్ధన్, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లో పరికరాల చోరీపై ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న వాకర్స్

రాయికల్: పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో పరికరాల చోరీపై శనివారం వాకర్స్ ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేశారు. చోరీ అయిన పరికరాలను గుర్తించి దొంగలను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ మోసారపు సంతోష్, పారిపల్లి శ్రావణ్, గుర్రాల సాయికృష్ణ, సాయికుమార్, దాసరి గంగాధర్, మ్యాకల రమేశ్ పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


పుణ్యహావచనంలో పాల్గొన్న అర్చకులు

రాయికల్: మండలంలోని భూపతిపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. నూతన ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా పుణ్యహావచనం, అంకురార్పన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవిందరాజస్వామి, పండితులు మరింగంటి రామకృష్ణచార్యులు, వెంకటరమణ, వెంకటకృష్ణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

జగిత్యాల: ప్రతీ సీనియర్ సిటిజన్స్‌కు వృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన పెంపొందించడం కోసం ప్రతీ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో సంరక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లలో పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వృద్ధుల సంరక్షణ గురించి తెలుసుకోవాలని, హక్కులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాశ్‌రావు, అశోక్‌రావు, హన్మంతరెడ్డి, విఠల్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల జెడ్పీ హైస్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జెడ్పీ హైస్కూల్‌లో తరగతి గదుల కొరత ఉందని గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విన్నవించారు. స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ. 15 లక్షలు కేటాయించారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

– ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల: అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో రూ.40 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రం నలువైపులా రోడ్లు వేయిస్తున్నామని, అలాగే ఇటీవల ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ఆవరణలో నీటి ట్యాంక్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణాభివృద్ధికి నావంతు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్లు పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భద్రు నాయక్ శనివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

విద్యుత్‌షాక్‌తో మరణించిన బాధిత కుటుంబాలకు విద్యుత్ శాఖ ఆర్థికసాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన సముదుల తిరుపతి ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా, ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును రూ.4.30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావు, ఏడీ జవహర్‌లాల్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ ..

రాయికల్: పట్టణానికి చెందిన కైరం లత ఎముకల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మ్రరిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన రామడుగు మనోహర్ ఇటీవల ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించగా, శనివారం మనోహర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి సన్మానించారు.

గుర్తు తెలియని మృతదేహం

మేడిపల్లి:మండలంలోని వల్లంపల్లి శివారు ఎస్సారెస్పీ కాలువలో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు ఎస్సై సుప్రియ తెలిపారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో ఆధారాలు లభించలేదని, పసుపు కలర్ చొక్కా, మెడలో రుద్రాక్ష ఉందని పేర్కొన్నారు. సమాచారం కావాలిసనవారు మేడిపల్లి పోలీసులను సంప్రదించాలని కోరారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తాం

మల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. మండలంలోని వేంపల్లి, వెంకట్రావ్‌పేట, రేగుంట గ్రామాల్లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డితో కలిసి పలు బాధిత కుటుంబాలను శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో పీసీసీ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన డీఎల్‌ఆర్ కల్యాణ మండపాన్ని శనివారం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, రాజేందర్, రాజన్న పాల్గొన్నారు.

ఘనంగా పీవీ రావు జయంతి వేడుకలు

పెగడపల్లి: మండల కేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాల సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, రాష్ట్ర నాయకుడు ప్రదీప్, మండల నా యకులు శ్రీనివాస్, వెంకట్రాజం, సంజీవ్, మాణిక్యం, సంతోష్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

12న పాపన్న గౌడ్ విగ్రహాలు ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: నియోజకవర్గంలోని మల్లాపూర్, చిట్టాపూర్, సాతారాం, దబ్బా, మేడిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలను 12న తేదీన ఆవిష్కరిస్తున్నట్లు పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరశురామ్‌గౌడ్ తెలిపారు. పట్టణంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, చెట్లపల్లి చంద్రశేఖర్, ఏపూరి శ్రీనివాస్,రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రత్నాకర్ రావు సేవలు మరవలేనివి


ధర్మపురిలో నివాళి అర్పిస్తున్న ప్రభుత్వ విప్, నాయకులు


కోరుట్లలో జువ్వాడి బ్రదర్స్ నివాళి

ధర్మపురి/కోరుట్ల/మెట్‌పల్లి/రాయికల్/మల్లాపూర్/ ఇబ్రహీంపట్నం: మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అన్నారు. జువ్వాడి రత్నాకర్ రావు వర్థంతి సందర్భంగా ధర్మపురి, వివిధ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ధర్మపురిలో రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని, ధర్మపురిలో రత్నాకర్ రావు విగ్రహాన్ని నెలకొల్పుతామని లక్ష్మణ్ కుమార్ అన్నారు. రత్నాకర్‌రావు ఆశయ సాధనకు కృషి చేస్తామని జువ్వాడి బ్రదర్స్ అన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్ పట్టణాలు, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో ఆయన చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో జువ్వాడి కృష్ణారావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, కొమొరెడ్డి విజయ్ ఆజాద్, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి


టీకా వేస్తున్న వైద్యులు

జగిత్యాల: సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కోసం గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఐఎంఏ శాఖ అధ్యక్షుడు హేమంత్ అన్నారు. ఐఎంఏ హాల్‌లో జగిత్యాల గైనకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల రెండో శనివారం వ్యాక్సిన్ అందించేలా చర్యలు చేపడుతున్నామని, మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గైనకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మిని మాట్లాడుతూ సర్వైకల్ నివారణ కోసం ప్రతీ ఒక్కరు వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు శ్రీలత, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సుధీర్‌కుమార్, పద్మ రాథోడ్ పాల్గొన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళి


నివాళి అర్పిస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్: భారత్ పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన సచిన్ యాదవ్, మురళీనాయక్‌ల చిత్రపటాలకు భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో భారత్ సురక్షాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, ప్రతినిధులు పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో యువకుల ఆధ్వర్యంలో శనివారం జవాన్ మురళీనాయక్‌కు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

కోరుట్ల: అమర జవాన్ మురళీ నాయక్‌కు స్థానిక కల్లూర్ రోడ్‌లోని గడి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ఘనంగా నివాళి అర్పించారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అమర జవాన్ మురళీ నాయక్‌కు కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సైన్యానికి మద్దతుగా ర్యాలీలు, పూజలు


దుంపేటలో కాంగ్రెస్ నాయకుల పూజలు


పెగడపల్లిలో ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్లరూరల్: పాకిస్థాన్‌పై యుద్ధం చేస్తున్న భారత సైనికులు యుద్ధంలో విజయం సాధించాలని కోరుతూ వెంకటాపూర్ వేంకటేశ్వర ఆలయంలో గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కటుకం రాజేష్, తోట నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: ఉగ్రవాదులపై సిందూర్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భారత సైన్యానికి మద్దతుగా కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని శ్రీలక్ష్మినృసింహస్వామి ఆలయంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

పెగడపల్లి: భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, విండో మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వైస్ చైర్మెన్ సత్తిరెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

రాయికల్: భారత జవాన్లకు మద్దతుగా శనివారం రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయం, కొత్తపేట రాజరాజేశ్వరస్వామి నాగాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీ చైర్మన్లు దాసరి గంగాధర్, మచ్చ శ్రీధర్, రాంయాదవ్, ఈవోలు, నాయకులు పాల్గొన్నారు.


రాయికల్ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న యువకులు

చకచకా ఆలయ పునఃనిర్మాణ పనులు


కొనసాగుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులు

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. దాదాపు 500 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్వయంభూగా వెలసిన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించడానికి 2016–17 సంవత్సరంలో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత మన ఊరు. మన ఎంపీ కార్యక్రమంలో భాగంగా రూ. 32 లక్షలు దేవాదాయశాఖ నుండి సీజీఎఫ్ నిధులను మంజూరు చేయించారు. సాంకేతిక కారణలో పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ఎనిమిది నెలల క్రితం పనులు ప్రారంభించగా పనులు 50 శాతం పూర్తయ్యాయి. స్వామివారి ప్రధాన ఆలయం ముందు నూతన హంగులతో దేవతామూర్తులతో మండప నిర్మాణం పూర్తి చేశారు. స్వామివారి ఆలయంతో పాటు అనుబంధ శ్రీవెంకటేశ్వర, శివాలయాలకు కలిపి మూడు గోపుర నిర్మాణ పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. మరో మూడు నెలల్లో పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి


టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి

జగిత్యాల: ప్రతీ ఒక్క రైతు గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ అన్నారు. శనివారం జగిత్యాలలోని హన్మాజీపేటలో 30 తెల్లజాతి పశువులకు, 131 గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైరస్ ప్రాణాంతకమైందని రైతులు తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుప్రజ, మాజీ సర్పంచ్ దామోదర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ గంగాధర్, విశాల్, నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం


సన్మానిస్తున్న గ్రామస్తులు

మేడిపల్లి: పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఏనుగు జాహ్నవి, ఏనుగు కౌశిక్, అల్లె సహస్రను దమ్మన్నపేట అలయన్స్ అధ్యక్షుడు రాచర్ల హనుమండ్లు, గ్రామస్తులు శనివారం సన్మానించారు. రాబోయే కాలంలో గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా గవర్నర్ బండ్ల గజానందం, సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ కటకం సురేందర్, జగిత్యాల ఉప గవర్నర్ కటకం రాజశేఖర్, జోన్ చైర్మన్ తొగరి లక్ష్మీపతి, క్లబ్ ప్రతినిధులు, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.